**202** | **II**

**Total No. of Questions – 16**
**Total No. of Printed Pages - 4**

**Regd. No.** | | | | | | | | | | |

## Part - II
## TELUGU, Paper – II
**(Second Language)**

**Time : 3 Hours]** **[Max. Marks : 100**

సూచన : (1) ప్రశ్న పత్రము ప్రకారము వరుస క్రమంలో సమాధానాలు వ్రాయాలి.

(2) **ఒక మార్కు** ప్రశ్నల జవాబులను కేటాయించిన ప్రశ్న క్రింద వరుస క్రమంలో వ్రాయాలి.

I. ఈ క్రింది పద్యాలలో ఒక పద్యానికి ప్రతిపదార్థ తాత్పర్యాలను వ్రాయండి. **1 × 8 = 8**

(1) తడవే లోరి పుళింద రాజ ! చను మధ్యాహ్నంబు డాయంగన
యెుడు నీవేళ శివార్చనంబునకు మా కేకాంతమై యుండఁగాఁ
బడు నీవుంగడు డస్సినాఁడ వటవీ పంక్తి ప్రచారంబులన్,
విడు కోపం బిదె శాంతి గైకొనుము వాగ్వివాదమిం తేటికిన్

(2) హరి పెకలించి తెచ్చి విహగాధిపుపై నిడియె న్ముదంబునన్
స్మరహర మౌళిచంద్ర సహజాతము బంధురగంధలుబ్ధ ష
ట్చరణపరీతమున్ సతత సత్ఫల పోషిత దేవజాతమున్
దరుణపలాశపుష్ప సముదాయ సమేతముఁ బారిజాతమున్.

II. ఈ క్రింది వానిలో ఒక ప్రశ్నకు 20 పంక్తులలో సమాధానం వ్రాయండి. **1 × 6 = 6**

(1) నిగమశర్మకు అక్క చెప్పిన హితవు ఏమిటి ?

(2) దైన్య భరితమైన బాలజీతగాని జీవనాన్ని కవి వర్ణించిన తీరు తెల్పండి.

III. ఈ క్రింది వానిలో ఒక ప్రశ్నకు 20 పంక్తులలో సమాధానం వ్రాయండి. **1 × 6 = 6**

(1) గోలకొండ పట్టణంలో వర్తక వాణిజ్య విశేషాలు తెలపండి.

(2) చార్లీ చాప్లిన్ జీవితాన్ని మీ పాఠ్యభాగం ఆధారంగా వివరించండి.

IV. ఈ క్రింది వానిలో **రెండు** ప్రశ్నలకు **15** పంక్తులలో సమాధానాలు వ్రాయండి. **2 × 4 = 8**

(1) 'కనువిప్పు' నాటిక సారాంశం ఏమిటి ?

(2) కొమరయ్య పాత్ర స్వభావాన్ని తెలపండి.

(3) రైతు ఆర్థిక పరిస్థితులను పేర్కొనండి.

(4) కొత్త ఆఫీసర్ ఆఫీసును సంస్కరించడానికి ఎన్నుకొన్న మార్గాన్ని వివరించండి.

V. ఈ క్రింది వానిలో **రెండింటికి** సందర్భ సహిత వ్యాఖ్యలు వ్రాయండి. **2 × 3 = 6**

(1) పుళిందాధిప యేమిటికి బలికెదీ భంగిన్

(2) నీకు నీయరాదు నిక్కువంబు.

(3) వారలు భారత క్షేమమునకు వేరు పుర్వులు

(4) ఆ క్షణాన చిల్లి పడుతుంది.

VI. ఈ క్రింది వానిలో **రెండింటికి** సందర్భ సహిత వ్యాఖ్యలు వ్రాయండి. **2 × 3 = 6**

(1) ఇది మీ ఊరనుకోకు, అనుకున్నట్లా సాగిరావడానికి.

(2) పరువూ పోతుంది; పరపతీ పోతుంది.

(3) వెరీగుడ్, నిజాయితీ అంటే అట్లా ఉండాలి.

(4) ఎత్తెడూ వద్దు, ఎత్తు బారమూ వద్దు.

VII. ఈ క్రింది వానిలో **రెండింటికి** సంక్షిప్తంగా సమాధానాలు వ్రాయండి. **2 × 2 = 4**

(1) నిగమశర్మ స్వభావమెట్టిది ?

(2) స్వాతంత్ర్యం కోసం పోరాడిన వారెవరు ?

(3) పసివాడిపై కురిసే వర్ష స్వభావాన్ని తెలపండి.

(4) బాలజీతగాని దుఃఖానికి కవి ఊహించిన కారణాలు ఏమిటి ?

VIII. ఈ క్రింది వానిలో **రెండింటికి** సంక్షిప్త సమాధానాలు వ్రాయండి. **2 × 2 = 4**

(1) ఎద్దును కొన్న కొత్తలో యజమాని ఎలా గౌరవించాడు ?

(2) గోన గన్నారెడ్డి నవలలోని చారిత్రక అంశాలు తెలపండి.

(3) "చతుర్ముఖ పారాయణం" పదబంధాన్ని వివరించండి.

(4) విదేశాలలో స్థిరపడిన తెలుగు వాళ్ళు తమ సంస్కృతిని ఎలా కాపాడుకుంటున్నారు ?

IX. క్రింది ప్రశ్నలన్నింటికీ **ఒక** వాక్యంలో సమాధానాలు వ్రాయండి. **6 × 1 = 6**

(1) శ్రీనాథుని బిరుదేమి ?

(2) తెలుగు పంచ కావ్యాలలో ఒకదానిని పేర్కొనండి.

(3) సత్యభామ అలుకకు కారణమైన పుష్పం ఏది ?

(4) బాపుజీ పట్ల ప్రజలకు ఏమి ఉండాలి ?

(5) వచన కవితా వికాసానికి కృషి చేసిందెవరు ?

(6) బాలజీతగాడు ధరించిన కాలిజోడు ఎలాంటిది ?

X. ఈ క్రింది ప్రశ్నలన్నింటికీ **ఒక** వాక్యంలో సమాధానం వ్రాయండి. **6 × 1 = 6**

(1) వజ్రాలకు పుట్టినిల్లు ఏది ?

(2) గోపిచంద్ రచించిన రెండు నవలల పేర్లు తెలపండి.

(3) ఏ భాషలో మాట్లాడటం విశ్వం గారికి వేడుక ?

(4) బ్రహ్మదేవునికి మొదట ఎన్ని తలలు ఉండేవి ?

(5) "ఆచారాలు – సంస్కరణలు" వ్యాస రచయిత ఎవరు ?

(6) చార్లీ చాప్లిన్ ఏ రస ప్రతిష్ఠాపనలో అద్వితీయుడు ?

XI. ఈ క్రింది వానిలో **ఒక** దానికి లక్షణాలు తెలిపి, ఉదాహరణతో సమన్వయించండి. **1 × 6 = 6**

(1) ఉత్పలమాల

(2) కందం

(3) తేటగీతి

XII. ఈ క్రింది ప్రశ్నలన్నింటికీ ఒక వాక్యంలో సమాధానాలు వ్రాయండి. **6 × 1 = 6**

(1) గురువు అనగా నేమి ?

(2) చంపకమాల పద్యంలోని గణాలు ఏవి ?

(3) సీస పద్యానికి అనుబంధముగా ఏ పద్యాలుండాలి ?

(4) మత్తేభము పద్యంలో యతిస్థానం ఎన్నవ అక్షరంలో ఉంటుంది ?

(5) ప్రాస అనగా నేమి ?

(6) శార్దూలం పద్యపాదంలో ఎన్ని అక్షరాలు ఉంటాయి ?

XIII. క్రింది వానిలో ఒక దానికి లక్షణాలు తెలిపి, ఉదాహరణతో సమన్వయించండి. 1 × 6 = 6

(1) లాటానుప్రాసాలంకారం (2) రూపకాలంకారం (3) అతిశయోక్తి అలంకారం

XIV. క్రింది ప్రశ్నలన్నింటికీ ఒక వాక్యంలో సమాధానం వ్రాయండి. 6 × 1 = 6

(1) ఉపమాలంకారానికి ఉదాహరణ ఇవ్వండి.

(2) అలంకారాలు ఎన్ని రకములు ?

(3) వృత్యానుప్రాసాలంకారానికి ఉదాహరణ ఇవ్వండి ?

(4) శబ్దాలంకారం అంటే ఏమిటి ?

(5) ఉపమానం అంటే ఏమిటి ?

(6) ఛేకానుప్రాస అలంకారం శబ్దాలంకారమా ? అర్థాలంకారమా ?

XV. ఈ క్రింద పేర్కొన్న పదాలను ఆధారంగా చేసుకొని ఆదాయ పత్రం జారీకొరకు విజ్ఞాపన చేయడానికి వెళ్ళినపుడు అధికారితో సంభాషణను వ్రాయండి. 6 × 1 = 6

(ఆదాయ పత్రం–దరఖాస్తు–జతపరచు–ఉపకారవేతనం)

XVI. (అ) ఈ క్రింది ప్రశ్నలకు ఒక వాక్యంలో సమాధానం వ్రాయండి. 5 × 1 = 5

(1) అక్కడ అన్నది ఏ భాషా భాగం ?

(2) అవ్యయానికి ఒక ఉదాహరణ ఇవ్వండి.

(3) నామవాచకం అనగా నేమి ?

(4) 'వీడు అబద్ధాల పుట్ట' వాక్యం లోని 'వీడు' అన్నది ఏ భాషా భాగం ?

(5) రాణి 'మంచి తెలివి' గల పిల్ల వాక్యంలోని విశేషణం ఏమిటి ?

(ఆ) ఈ క్రింది ప్రశ్నలకు ఒక వాక్యంలో సమాధానములు వ్రాయండి. 5 × 1 = 5

(1) భావ దోషానికి ఒక ఉదాహరణివ్వండి.

(2) పగిలిన – పలిగినగా పలకడంలోని ఉచ్చారణ దోషం ఏది ?

(3) వాక్య దోషాలు ఎన్ని రకములు ?

(4) 'భారతం' ను 'బారతం' గా పలకడంలోని ఉచ్చారణ దోషాన్ని గుర్తించండి.

(5) 'విధ్యార్థి' పదం సరైన రూపం వ్రాయండి.